# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

## తెలంగాణ రౌండప్

ఆదివారం | 23 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


## సీపేజ్ వచ్చిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉంది

- ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యల పట్ల కేటీఆర్ ఆగ్రహం
- ఉదయం ప్రమాదం జరిగితే మధ్యాహ్నం వరకు ప్రభుత్వంలో చలనం లేదని విమర్శ
- టన్నెల్‌లో ఎంతమంది ఉన్నారో చెప్పాలన్న కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపేజ్ వచ్చిందని, అందుకే టన్నెల్ కూలిందని మంత్రి చెప్పడం విడ్డూరమని ఆయన అన్నారు. ఈ ప్రమాద ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఎస్ఎల్‌బీసీ పనులు నాలుగు రోజుల క్రితమే మొదలయ్యాయని, కానీ జరిగిన ప్రమాదాన్ని దాచిపెట్టడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు వారి ఆలోచనలకు అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు. ప్రమాదం ఉదయం ఎనిమిదిన్నరకు జరిగితే మధ్యాహ్నం వరకు ప్రభుత్వంలో చలనం లేదని, ఇది దురదృష్టకరమని అన్నారు.
ఇప్పటి వరకు ఎంతమంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకున్నారో తెలియని పరిస్థితి నెలకొని ఉందన్నారు. సీపేజ్ వచ్చిందని, అందుకే టన్నెల్ కూలిందని చెబుతున్నారని, సీపేజ్ వచ్చినప్పుడు జాగ్రత్తలు ఎందుకు తీసుకోలేదని

-3లో

## కేసీఆర్,కేటీఆర్,హరీశ్.. జనాభా లెక్కల్లోనే లేరు

- మిగతా 3లో...

## మహాశివరాత్రి సందర్భంగా 3,000 ప్రత్యేక బస్సులు

- వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు
- శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444 ప్రత్యేక బస్సులు
- ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను సవరించిన ప్రభుత్వం

-3 లో




సూరారం సర్వే నెం.31 ప్రభుత్వ భూమిలో రెవెన్యూ హెచ్చరిక బోర్డు..

# ప్రభుత్వ భూమి... కబ్జాయత్నానికి బ్రేక్..

### తొలగించిన రెవెన్యూ హెచ్చరిక బోర్డు స్థానంలో.. మరో బోర్డు పెట్టిన అధికారులు..

ప్రస్తుతం అన్ని నేరాల కంటే భూ కబ్జాల నేరాలు మితిమీరి పోతున్నాయి.. ప్రభుత్వ బోర్డులు పెట్టినా తొలగించి కబ్జాలకు పాల్పడినా చర్యలు ఉండవు, కారణం, ముడుపులే కావచ్చు..! నేతల సిఫార్సులే కావచ్చు..! చిన్న చిన్న నేరాలకు కఠినమైన శిక్షలు విధించే మన చట్టాలు.. వందలు, వేలకోట్లు విలువైన ప్రభుత్వ ఆస్తులు హరించే భూ కబ్జాదారులకు మాత్రం వర్తించవు..!కబ్జాదారులు దర్జాగా అవినీతి అధికారులతో కలిసి తిరగడం మామూలై పోయింది.. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. అక్కడ కబ్జాదారులు రాబందుల్లా వాలి పోవడం, రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు చేపట్టడం సర్వసాధారణంగా తయారైంది.. వీళ్ళకు తోడు కొండంత అండగా చోటామోటా నేతలు ఉండనే ఉన్నారు.. ఎవరి స్థాయిలో వాళ్ళు పలుకుబడి ఉపయోగించి (ముడుపులతో) అధికారులను ప్రసన్నం చేసుకుంటే చాలు.. ఇక ఆస్థలం వారికి సొంతమైనట్లే.. ఇలా అక్రమ కట్టడాలను దక్కించుకోవడం నిత్యం చూస్తున్నదే.. కొందరు అధికారులు మంచివాళ్ళు ఉన్నప్పటికీ వాళ్ళను కూడా మలినం చేసే నేతలు ఉన్నారు.. కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఫిబ్రవరి 22:

-2లో

- కుత్బుల్లాపూర్ మండలం సూరారం సర్వే నెంబర్ 31లో 8 గుంటల ప్రభుత్వ భూమి..
- నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కనే ఈ విలువైన సర్కారు స్థలంపై కబ్జాదారుల కన్ను..
- సూరారం పాలఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న ఈ ప్రభుత్వ స్థలంపై 2019 నుండి కబ్జాకు యత్నం..
- గతంలో భారీ కంటైనర్‌ల పార్కింగ్‌తో ఆక్రమణకు యత్నం.. పత్రికల్లో వార్తలతో బోర్డు ఏర్పాటు..
- తాజాగా మరోసారి రెవెన్యూ హెచ్చరిక బోర్డును తొలగించి మళ్ళీ పార్కింగ్‌లు..
- శనివారం కుత్బుల్లాపూర్ తహశీల్దార్ ఆదేశాలతో కొత్త బోర్డును పెట్టిన ఆర్ఐ విజయ్‌కుమార్..

## శవాల మీద పేలాలు ఏరుకునే సంస్కృతి మీది, మీ పార్టీది



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ కు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ఖమ్మంలో రైతుకు బేడీలు వేసింది బీఆర్ఎస్ పార్టీనే కాదా అని ప్రశ్నించారు. ఇందిరా గాంధీ పేదలకు ఇచ్చిన భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం వేసి అమ్ముకుందని ఆరోపించారు.

అధికారంలో ఉండగా భూ రికార్డుల సవరణ పేరుతో ధరణి అనే వ్యవస్థను తెచ్చి %ఌ% శాఖా మంత్రిగా రైతుల భూముల వివరాలు, ఆధార కార్డ్, బ్యాంకు ఖాతా నంబరు విదేశీ కంపెనీకు ఇచ్చింది మీరు కాదా..? రెవెన్యూ మంత్రిగా ఉండి 30 లక్షల ఎకరాల భూమిని నిషేదిత జాబితాలో పెట్టి తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న భూమి హక్కును రద్దు చేసింది మీరు కాదా.. ? ధరణి దేశంలోనే

-3లో

## మూసీ కూల్చివేతల్లో ఉద్రిక్తత..

### మలక్ పేటలో కూల్చివేతలు అడ్డుకున్న మూసీ బాధితులు..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో మూసీ కూల్చివేతల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంది.. మూసీ పునరుజ్జీవంలో భాగంగా ఆక్రమణలు తొలగిస్తున్న హైడ్రా మలక్ పేటలో కూల్చివేతలు చేపట్టింది. ఈ క్రమంలో మలక్ పేటలో కూల్చివేతలను అడ్డుకున్నారు బాధితులు. తమకు పునరావాసం కల్పించడంలో అన్యాయం జరుగుతోందంటూ ఆందోళన దిగారు. ఒక ఇంట్లో నాలుగు, ఆరు ఫ్యామిలీలు ఉన్నా ఒక్కటే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు బాధితులు. అన్ని ఫ్యామిలీలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు బాధితులు. ఇదిలా ఉండగా.. మూసీ పునరుద్ధరణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేవంత్ సర్కార్ 2030 నాటికి మూసీ డెవలప్మెంట్ పూర్తి చేసే టార్గెట్ తో ముందుకెళ్తోంది. మల్లన్న సాగర్‌నుంచి మంచి నీటిని తీసుకునేందుకు ట్రంక్‌పైప్‌లైన్ కోసం టెండర్లను కూడా పిలిచినట్లు తెలిసింది. మూసీ పునరుజ్జీవంకు సంబంధించి ప్రభుత్వం రివర్ బెడ్ లో

-3లో






# ప్రభుత్వ భూమి... కబ్జాయత్నానికి బ్రేక్..

## తొలగించిన రెవెన్యూ హెచ్చరిక బోర్డు స్థానంలో.. మరో బోర్డు పెట్టిన అధికారులు..




సర్వే నెం.31 ప్రభుత్వ భూమిలో ఆక్రమించి 2019లో పార్కింగ్.. ఫైల్‌ఫోటో..

ప్రస్తుతం అన్ని నేరాల కంటే భూ కబ్జాల నేరాలు మితిమీరి పోతున్నాయి.. ప్రభుత్వ బోర్డులు పెట్టినా తొలగించి కబ్జాలకు పాల్పడినా చర్యలు ఉండవు, కారణం, ముడుపులే కావచ్చు..! నేతల సిఫార్సులే కావచ్చు..! చిన్న చిన్న నేరాలకు కఠినమైన శిక్షలు విధించే మన చట్టాలు.. వందలు, వేలకోట్లు విలువైన ప్రభుత్వ ఆస్తులు హరించే భూ కబ్జాదారులకు మాత్రం వర్తించవు..!కబ్జాదారులు దర్జాగా అవినీతి అధికారులతో కలిసి తిరగడం మామూలై పోయింది.. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. అక్కడ కబ్జాదారులు రాబందుల్లా వాలి పోవడం, రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు చేపట్టడం సర్వసాధారణంగా తయారైంది.. వీళ్ళకు తోడు కొండంత అండగా చోటామోటా నేతలు ఉండనే ఉన్నారు.. ఎవరి స్థాయిలో వాళ్ళు పలుకుబడి ఉపయోగించి (ముడుపులతో) అధికారులను ప్రసన్నం చేసుకుంటే చాలు.. ఇక ఆస్థలం వారికి సొంతమైనట్లే.. ఇలా అక్రమ కట్టడాలను దక్కించుకోవడం నిత్యం చూస్తున్నదే.. కొందరు అధికారులు మంచివాళ్ళు ఉన్నప్పటికీ వాళ్ళను కూడా మలినం చేసే నేతలు ఉన్నారు..కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఫిబ్రవరి 22:

సూరారం సర్వే నెం.31 ప్రభుత్వ భూమిలో **రెవెన్యూ హెచ్చరిక బోర్డు..**




2019నాటి కుత్బుల్లాపూర్ రెవెన్యూ హెచ్చరిక బోర్డు.. ఫైల్ ఫోటో..

- కుత్బుల్లాపూర్ మండలం సూరారం సర్వే నెంబర్ 31లో 8 గుంటల ప్రభుత్వ భూమి..
- నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కనే ఈ విలువైన సర్కారు స్థలంపై కబ్జాదారుల కన్ను..
- సూరారం పాలఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న ఈ ప్రభుత్వ స్థలంపై 2019 నుండి కబ్జాకు యత్నం..
- గతంలో భారీ కంటైనర్‌ల పార్కింగ్‌తో ఆక్రమణకు యత్నం.. పత్రికల్లో వార్తలతో బోర్డు ఏర్పాటు..
- తాజాగా మరోసారి రెవెన్యూ హెచ్చరిక బోర్డును తొలగించి మళ్ళీ పార్కింగ్‌లు..
- శనివారం కుత్బుల్లాపూర్ తహశీల్దార్ ఆదేశాలతో కొత్త బోర్డును పెట్టిన ఆర్ఐ విజయ్‌కుమార్..

కబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకోకపోవడం, కోట్లు విలువచేసే ప్రభుత్వ ఆస్తులు సులువుగా కొట్టేస్తున్నారు.. రెవెన్యూ అధికారులు బాధ్యతగా ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేస్తే ప్రభుత్వ భూములకు ఈగతి పట్టేది కాదు.. పలుకుబడితో కొందరిని, పలు కారణాలతో మరకొందరిపై జాలి చూపిస్తూ చివరికి కబ్జాదారులు కుబేరులుగా వృద్ధి చెదుతున్నారు.. కుత్బుల్లాపూర్ మండలం సూరారం గ్రామ శివారు సర్వే నెంబర్ 31లో 8 గుంటల ప్రభుత్వ భూమిలో శనివారం తహశీల్దార్ ఆదేశాలతో, స్థానిక ఆర్ఐ విజయ్‌కుమార్ రెవెన్యూ బోర్డును ఏర్పాటు చేశారు..సంబంధిత స్థలాన్ని కబ్జా చేయడానికి సుమారు ఆరేళ్ళుగా చేస్తున్న ప్రయత్నానికి రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు బ్రేక్ వేస్తున్నారు.. నర్సాపూర్ హైవేను ఆనుకుని ఉన్న ఈ ప్రభుత్వ ఖాళీస్థలంపై..! ఓ వ్యక్తి తరచూ బోర్డు తొలగించి పార్కింగ్‌కి అద్దెకు ఇస్తున్నట్టు సమాచారం.. 2019 లోనూ బోర్డు ఉండగానే భారీ కంటైనర్‌లు పార్కింగ్ చేశారు.. ఆతర్వాత రెవెన్యూ బోర్డునే తొలగించారు.. పత్రికల్లో వచ్చిన కథనాలతో, అధికారులు కొత్త బోర్డు పెట్టారు.. అయినప్పటికీ మూడు నెలల క్రితం మళ్ళీ బోర్డును తీసేశారు.. ఈ విషయాన్ని "పెన్ పవర్" ప్రతినిధి రెవెన్యూ అధికారులతో ప్రస్తావించగా..! శనివారం కొత్త బోర్డును ఏర్పాటు చేశారు.



2019లో రెవెన్యూ బోర్డు తొలగించిన మార్కింగ్.. ఫైల్‌ఫోటో..



2019లో ప్రభుత్వ బోర్డు సాక్షిగా ఆక్రమించి, కంటైనర్ వాహనాల పార్కింగ్.. ఫైల్‌ఫోటో..

# కేసీఆర్,కేటీఆర్,హరీశ్.. జనాభా లెక్కల్లోనే లేరు: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు రేవంత్. ప్రతిపక్షాలు మొండిగా. .తొండిగా వాదిస్తున్నారని విమర్శించారు రేవంత్. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు. కులగణన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు రేవంత్. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు రేవంత్. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు రేవంత్ .

# 8 మందిని కాపాడేందుకు ఆర్మీని రంగంలోకి దింపుతున్నాం:

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది చిక్కుకున్నారని, అందులో ఆరుగురు జేపీ అసోసియేట్ కార్మికులు, మరో ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారని.. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని రప్పిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమగట్టు కాలువ ప్రమాద స్థలాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శనివారం (ఫిబ్రవరి 22) ఉదయం 8 గంటలకు కార్మికులు టన్నెల్ లోపలికి వెళ్లి.. 8.30 గంటలకు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆన్ చేశారని తెలిపారు.టన్నెల్ బోరింగ్ మిషన్ ఆన్ చేశాకే ప్రమాదం జరిగిందన్నారు. టన్నెల్‌లో ఒకవైపు నుంచి నీరు లీక్ అయ్యి మట్టి కుంగిందని.. దీంతో అధికారులు ముందే అప్రమత్తమై కొందరు కార్మికులను బయటకు పంపించారని తెలిపారు. టీబీఎం ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టారని చెప్పారు. ప్రమాదంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు సర్వశక్తులా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇప్పటికే రెస్క్యూ టీంలు రంగంలోకి దిగాయని.. ఆర్మీతో కూడా మాట్లాడుతున్నామని పేర్కొన్నారు.

ఈ రాత్రి వరకు సంఘటనా స్థలికి భారత సైన్యం రెస్క్యూ టీంలు చేరుకునే అవకాశం ఉందని చెప్పారు. టన్నెల్ ప్రమాద నిపుణులతో చర్చలు జరుపుతున్నామన్నారు. ఇటీవల ఉత్తరఖండ్‌లో ఈ తరహా సంఘటన చోటు చేసుకున్నప్పుడు పాల్గొన్న రెస్క్యూ టీంను ఇక్కడికి రప్పిస్తున్నామని అన్నారు. టన్నెల్ లో చిక్కుకున్నవారిలో జార ండ్, యూపీ వాసులు ఉన్నారని తెలిపారు. టన్నెల్ 14 కిలో మీటర్ల లోపల ఉన్నందున సహాయక చర్యలు సవాల్‌గా మారాయని పేర్కొన్నారు.

# శవాల మీద పేలాలు ఏరుకునే సంస్కృతి మీది, మీ పార్టీది

- మొదటి పేజి తరువాయి

ఒక “భూ కుంభకోణం” మీరు చేసిన ఈ నిర్వాకం వల్ల ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, కుటుంబంతో సహా రోడ్డున పడ్డారు. శవాల మీద పేలాలు ఏరుకునే సంస్కృతి మీది, మీ పార్టీది..!

%ట=రా% పార్టీని %దీ=రా% పార్టీగా మార్చుకున్న రోజే తెలంగాణ పదాన్ని ఉచ్చరించే నైతిక హక్కు మీరు కోల్పోయారు. ఆ మాటకొస్తే మీరు ప్రతి పక్షంగా కూడా పనికిరారు. ఎన్నికలైన తరువాత ప్రజా తీర్పు మేరకు మిమ్మల్ని ప్రతిపక్ష స్థానంలో కూర్చుండబెడితే ప్రతిపక్ష నాయకుడిగా అన్నీ హోదాలు అనుభవిస్తూ శాసన సభకు అడుగుబెట్టకపోవడం రాష్ట్ర చరిత్రలో మొదటి సారి అని తన ఎక్స్ లో కోదండ రెడ్డి కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. అంతకు ముందు రైతు కమిషన్ ఛైర్మన్ పై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. వాస్తవాలు చెప్పాల్సింది పోయి..కోదండ రెడ్డి వాటిని కప్పిపుస్తున్నారని అన్నారు. ఎండలు ఎక్కువ కావడం వల్ల పంటలు ఎండిపోయాయని కోదండ రెడ్డి మాట్లాడం విడ్డూరం. పంటలను కాపాడుకోలేక రైతులు విలవిలలాడుతుంటే బోర్లు వేసి ఆర్థికంగా నష్టపోవద్దంటూ ఉచిత సలహాలు ఇస్తారా అని ధ్వజమెత్తారు కేటీఆర్.

# సీపేజ్ వచ్చిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉంది

- మొదటి పేజీ తరువాయి

నిలదీశారు. సుంకిశాల ప్రమాదంలా దీనిని కూడా దాచిపెట్టే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. టన్నెల్‌లో ఎంతమంది ఉన్నారు? వారిని రక్షించడానికి ఏం ప్రయత్నాలు చేస్తున్నారు? అని నిలదీశారు.

# మూసీ కూల్చివేతల్లో ఉద్రిక్తత..

- మొదటి పేజీ తరువాయి

ఉన్న వాళ్లను తరలించే క్రమంలో ఆందోళనలు జరిగాయి. దీంతో ప్రభుత్వం వారికి పూర్తి స్థాయిలో సాయం అందించింది. బీజేపీ పెద్దలు సైతం మూసీ పునరుజ్జీవం మంచి విషయమని సపోర్ట్ చేస్తుండటంతో వేగంగా పనులను ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఒక్కో ప్రాంతాన్ని పూర్తి చేసుకుంటూ వెళితే.. బఫర్ జోన్‌లో ఉన్న వారు కూడా అంగీకరించి.. ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా 3,000 ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఈ నెల 24 నుండి నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు మూడు వేల ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలాలకు 171, కాళేశ్వరానికి 80, వేములవాడకు 51 బస్సులతో పాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, కుర్చీలు, తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించింది.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం శివరాత్రికి నడిచే ప్రత్యేక బస్సుల్లో ధరలను 50 శాతం మేర సవరించింది. రెగ్యులర్ సర్వీసుల టిక్కెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. 24 నుండి 28వ తేదీ వరకు నడిచే ప్రత్యేక బస్సుల్లో సవరించిన ఛార్జీలు అమలవుతాయి

# కరీంనగర్‌లో రేపు సీఎం రేవంత్ బహిరంగ సభ

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలన్నార మంత్రి పొన్నం ప్రభాకర్. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచారలో భాగంగా ఫిబ్రవరి 24 న SRR కళాశాలలో మైదానంలో సీఎం బహిరంగ సభ ఉంటుందన్నారు పొన్నం. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి తాము ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా, ఇంజినీరింగ్ కళాశాలలు రాబోతున్నాయని చెప్పారు. బండి సంజయ్ కాంగ్రెస్ ను బద్నామ్ చేస్తున్నారని మండిపడ్డారు పొన్నం. ఆయనకు పట్టభద్రుల ఎన్నికల్లో ఓటే లేదన్నారు. ఆరేళ్లలో తెలంగాణకు ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పి బండి సంజయ్ ఓట్లు అడగాలన్నారు. బీసీ రిజర్వేషన్ పై తెలంగాణ అసెంబ్లీలో చట్టం చేసిన తర్వాత కేంద్రంలో బిల్లు తెచ్చే బాధ్యత కేంద్రానిదేనన్నారు. ఈబీసీ వాళ్ళు కూడా బీసీనే..అందులో ముస్లింలు లేరా? అని ప్రశ్నించారు. ప్రతీది రాజకీయం చేయొద్దన్నారు పొన్నం. 15 శాతం కమిషన్ తీసుకుంటున్నారని బండి సంజయ్ తమపై చేసిన ఆరోపణలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తొలగించారో ముందు బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డికి 30కోట్లు ఇచ్చామని చెబుతున్నారు..పైసలు ఇస్తే తీసుకొని కాంగ్రెస్ కి ఓటు వెయ్యాలన్నారు పొన్నం.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి, కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. టన్నెల్ పైకప్పు కూలిన ఘటనపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. మంత్రి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, అధికారులు ఉన్నారు. ప్రమాద ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావాలన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని స్పష్టం చేశారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సుంకిశాల ఘటన మరువక ముందే మరో దుర్ఘటన జరగడం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌పై పారదర్శకంగా విచారణ జరిపించాలని అన్నారు.

## హైదరాబాద్‌లో నడిరోడ్డుపై తండ్రిని హత్య చేసిన కొడుకు



**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లాలో కన్న కొడుకే తండ్రిని నడిరోడ్డుపై హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ దారుణ ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్‌లోని లాలాపేటకు చెందిన 45 ఏళ్ల మొగిలిని అతని తనయుడు సాయికుమార్ హత్య చేశాడు. తండ్రీకొడుకులు ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పని చేస్తున్నారు. మొగిలి నిత్యం మద్యం తాగి ఇంట్లో గొడవ చేస్తుండటంతో కొడుకు హత్య చేసినట్లు చెప్పారు.శనివారం మధ్యాహ్నం లాలాపేట నుండి మొగిలి బస్సులో బయలుదేరగా, కొడుకు ద్విచక్ర వాహనంపై అనుసరించాడు. ఈసీఐఎల్ బస్ స్టాండ్ వద్దకు రాగానే తండ్రి మొగిలి బస్సు దిగాడు. వెంట తెచ్చుకున్న చాకుతో పది పదిహేనుసార్లు విచక్షణారహితంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడిన మొగిలిని స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# విమానంలో విరిగిన సీటులో కూర్చుని ప్రయాణం చేసిన కేంద్రమంత్రి




**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు విమాన ప్రయాణంలో చేదు అనుభవం ఎదురైంది. ఎయిరిండియా విమానంలో ఆయన విరిగిన సీటులో కూర్చుని గంటన్నర పాటు ప్రయాణించాల్సి వచ్చింది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కొన్ని రోజుల కిందట భోపాల్ నుంచి ఢిల్లీ ప్రయాణించారు. ఎయిరిండియా విమానం ఎక్కిన ఆయన తాను బుక్ చేసుకున్న సీటు విరిగిపోయి ఉండడాన్ని గుర్తించారు. దాంతో ఆయన విమానసిబ్బందిని పిలిచి, సీటు విరిగిపోయిన విషయం వారికి తెలియజేశారు. విమానంలో ఇదొక్కటే కాదు... మరి కొన్ని సీట్లు కూడా విరిగిపోయి ఉన్నాయన్న సమాధానం వారి నుంచి వినిపించింది. ఈ విషయం మేనేజ్ మెంట్ కు కూడా తెలుసని, విరిగిన సీటును ఎవరికీ కేటాయించవద్దని ఆదేశాలు కూడా ఉన్నాయని వారు కేంద్రమంత్రికి తెలిపారు. కాగా, ఆ విమానంలో తాను పడుతున్న ఇబ్బందిని గమనించి ఇతర ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోవాలని ఆఫర్ చేశారని, అయితే వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకన్న ఉద్దేశంతో విరిగిన సీటులోనే కూర్చుని ఢిల్లీ వచ్చానని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరించారు. ఎయిరిండియా సంస్థను టాటా గ్రూప్ హస్తగతం చేసుకున్నాక, ఆ విమానయాన సంస్థ పరిస్థితులు బాగుపడతాయని భావించానని, కానీ, అది తన భ్రమ అని ఇప్పుడు అర్థమైందని వ్యాఖ్యానించారు. ఓ టికెట్ కు పూర్తి ఛార్జీ వసూలు చేసినప్పుడు, ఇలాంటి విరిగిపోయిన సీట్లు కేటాయించడం మోసపూరితం కాదా అని శివరాజ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కేంద్రమంత్రి ట్వీట్ పై ఎయిరిండియా స్పందించింది. ఆయనకు క్షమాపణలు తెలియజేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని వెల్లడించింది.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడంపై తీవ్రంగా స్పందించిన హరీశ్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా స్పందించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్పకూలడం కాంగ్రెస్ కమీషన్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఎక్స్ వేదికగా ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ అసమర్థతకు, చేతగానితనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదేనని ఎద్దేవా చేశారు. వరుస ఘటనలు కాంగ్రెస్ కమీషన్ సర్కార్ వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని హరీశ్ రావు అన్నారు. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్న విషయం తెలిసినప్పటికీ ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిన ఘటనలో కార్మికులు తీవ్రంగా గాయపడినట్లు తెలిసిందని రాసుకొచ్చారు. మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లుగా తెలుస్తోందని, వారిని క్షేమంగా బయటకు తీసుకు వచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు.

ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. వెంటనే డీ-వాటరింగ్ చేసి, విద్యుత్‌ను పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకు రావాలని హరీశ్ రావు అన్నారు. ఈ ప్రమాద ఘటనపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ దర్యాప్తు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

నాగర్‌కర్నూలు జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ పనులు జరుగుతుండగా టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం జరిగింది. ఎస్ఎల్‌బీసీ పనులు నాలుగు రోజుల క్రితమే పునఃప్రారంభమయ్యాయి.

# ఆధార్ కార్డు అప్డేట్ రూల్స్.. పేరు,అడ్రస్ ఎన్నిసార్లు మార్పు చేసుకోవచ్చు?

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో మనందరికి తెలుసు..ప్రభుత్వ పథకాలకు ఇది తప్పనిసరి. ఇక ప్రైవేట్ సంస్థల్లో గుర్తింపుగా మాండేటరీ. స్కూల్ అడ్మిషన్లు, బ్యాంకు ఖాతాలు తెరవడం వంటి వాటికి ఈ యూనిక్ నంబర్ తప్పనిసరి. ఒక్క ముక్కలో చెప్పాలంటే..వ్యక్తి గుర్తింపునకు ఆధార్ కార్డే ముఖ్యం.ఇలాంటి సమయంలో ఆధారు కార్డు తప్పుడు సమాచారం ఉంటే సమస్యలకు దారి తీస్తుంది. ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు UIDAI మన వివరాలు అప్డేట్ చేసుకునేందుకు అవకాశం ఇస్తుంది. అయితే అప్డేట్ చేసుకునేందుకు పరిమిత అవకాశాలు మాత్రమే ఇస్తుంది. ఆధారు కార్డులో పేరు, అడ్రస్, మొబైల్ నంబర్ వంటి సమాచారాన్ని ఎన్నిసార్లు అప్డేట్ చేసుకోవచ్చు అనేది ఈ ఆర్టికల్ లో తెలుసుకుందాం..




**మొబైల్ నంబర్ అప్డేట్..**

ఆధార్ కార్డుకు లింకప్ చేయబడిన మొబైల్ నంబర్ ఎన్నిసార్లు అయినా అప్డేట్ చేసుకోవచ్చు.. మొబైల్ నంబర్ లో తప్పులున్నా లేదా కొత్త నంబర్ తీసుకున్నా అప్డేట్ చేసుకోవచ్చు.మొబైల్ నంబర్ అప్డేడ్ కు లిమిట్ లేదు.

**పేరు అప్డేట్..**

ఆధార్ కార్డులో పేరులో ఏదైనా తప్పులుంటే మార్చడానికి మాత్రం కఠినమైన పరిమితులున్నాయి. ఆధార్ కార్డులో ఉన్న పేరులో ఏదైనా సవరణలు చేసుకోవాలంటే కేవలం రెండుసార్లు మాత్రమే అవకాశం ఉంది. కాబట్టి మీరు పేరును అప్డేట్ చేసుకునేముందు జాగ్రత్తగా చెక్ చేసుకొని అప్డేట్ చేసుకోవాలి. అప్డేట్ చేసుకునేందుకు పాన్ కార్డుగానీ, మ్యారేజ్ సర్టిఫికెట్ గానీ,పాస్ పోర్టు వంటి ప్రూఫ్ లను సమర్పించి అప్టేడ్ చేసుకోవాలి.

**పుట్టిన తేది అప్డేట్..**

ఇక పుట్టిన తేది మార్పుకు UIDAI ఒకే ఒక్క అవకాశం మాత్రమే ఇచ్చింది. బర్త్ సర్టిఫికెట్, ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్ వంటి సరియైన ప్రూఫ్ లను సమర్పించి ఆధార్ కార్డులో పుట్టిన తేదిని అప్డేట్ చేసుకోవాలి. ప్రత్యేకించి పుట్టిన తేది విషయంలో UIDAI రూల్స్ చాలా స్ట్రిక్ట్ గా ఉంటాయి. కాబట్టి వివరాలు ఎంటర్ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలి.

**అడ్రస్ లో మార్పులు**

ఇక అడ్రస్ అప్డేట్ విషయానికి వస్తే.. ఎన్నిసార్లైన చిరానామా (అడ్రస్) మార్చుకునేందుకు UIDAI అవకాశం ఇచ్చింది. కరెంట్ బిల్, రెంట్ అగ్రిమెంట్, బ్యాంక్ స్టేట్ మెంట్ వంటి ప్రూఫ్ లను సమర్పించి అన్ లిమిటెడ్ గా అడ్రస్ అప్డేట్ చేసుకోవచ్చు. ఆన్ లైన్ ద్వారా గానీ, ఆఫ్ లైన్ ద్వారాగానీ పైన తెలిపిన అప్డేట్ లను చేసుకోవచ్చు.

# తప్పయ్యింది క్షమించండి.. ఇకపై బెట్టింగ్ ప్రమోషన్లు చేయను: ఇన్ఫ్లూయెన్సర్ నాని

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ వంటివి ఎంతో మందిని పొట్టనబెట్టుకుంటున్నాయి. డబ్బుపై వ్యామోహం తో అమాయకులు తమకు తెలియకుండానే బెట్టింగ్, పేకాటకు వ్యసనపరులై తమ బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

యువత వీటి బారిన పడకుండా అప్రమత్తం చేయాల్సిన సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు.. డబ్బు కోసం వాటిని ఆడమని ప్రోత్సహిస్తున్నారు. నిమిషాల్లో లక్షలు, కోట్లు సంపాదించవచ్చని వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. ఈ ప్రమోషన్లపై కొన్ని రోజుల క్రితం ఐపీఎస్ అధికారి సజ్జనార్ సీరియస్ అయ్యారు. యువతను ఆన్‌లైన్ పందాలు, జూదం వైపు పురిగొల్పితే వినియోగదారుల రక్షణ చట్టం-2019, ఐటీ చట్టం- 2000 సెక్షన్ 79 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ నాని వెనక్కి తగ్గాడు. బెట్టింగ్ ప్రమోట్ చేయడానికి తాను చదువుకోకపోవడమే ప్రధాన కారణమని తెలిపాడు. ఇతరులను చూసి.. అది నిజమని నమ్మి వీడియోలు చేసేందుకు అంగీకరించినట్లు వెల్లడించాడు. భవిష్యత్తులో ఇటువంటి మరోసారి పునరావృతం అవ్వదని మాటిచ్చాడు. ఇతర ఇన్ఫ్లూయెన్సర్లు ఇటువంటి వీడియోలు చేయొద్దని కోరాడు. అందుకు సంబంధించిన వీడియోను సజ్జనార్ రీపోస్ట్ చేశారు.



ఇక మీదట ఆన్ లైన్ బెట్టింగ్ ప్రమోట్ చేయనని ప్రకటించిన నానిని సజ్జనార్ అభినందించారు. మిగతా సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు కూడా సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఇకనైనా బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లు ఆపమని కోరారు. కాదు, కూడదు 'మేం అలానే చేస్తాం. మా ఇష్టం' అనుకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భూపాలపల్లి జిల్లాలో ఘోరం : డబ్బా పాలు తాగిన చిన్నారి కవలలు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఘోరం జరిగింది. డబ్బా పాలు తాగిన నాలుగు నెలల కవలలు మృతి చెందిన ఘటన అందరిని కలిచివేస్తోంది. పసికందులు మృతితో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అసలేం జరిగిందంటే..? భూపాలపల్లి జిల్లాలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన మర్రి అశోక్ -లాస్య దంపతులకు నాలుగు నెలల క్రితం ఇద్దరు కవల పిల్లలు జన్మించారు. దీంతో తల్లి లాస్య ఇద్దరు చిన్నారులతో కలిసి తన అమ్మవాళ్ళ ఊరు నగరంపల్లిలో ఉంటుంది. ఫిబ్రవరి 22న ఇద్దరు చిన్నారులకు పాల పౌడర్ కలిపి ఇద్దరు పిల్లలకు పట్టించింది. డబ్బా పాలు పట్టించి పిల్లలను పడుకోబెట్టిన తర్వాత అకస్మాత్తుగా ముక్కులో నుంచి పాలు కారాయి.. ముక్కులో నుంచి పాలు రావడంతో వెంటనే స్థానిక డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లగా హార్ట్ బీట్ లేదని చెప్పాడు. స్థానిక డాక్టర్ సూచనతో వెంటనే చిన్నారులను భూపాలపల్లిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. ఇద్దరు కవల పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చనిపోయినట్టు తేల్చారు డాక్టర్లు. చిన్నారుల మృతితో బోరున విలపిస్తున్నారు కుటుంబసభ్యులు. ఇద్దరు కవల పిల్లలు చనిపోవడంతో నగరంపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యులు చెప్పినట్లు చిన్నారుల మృతికి డబ్బా పాలే కారణమా? లేక వేరే కారణాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## తక్షణమే ఏపీకి వెళ్లండి: డీజీ అంజనీకుమార్, అభిలాష బిస్త్‌ను రిలీవ్ చేసిన ప్రభుత్వం




**హైదరాబాద్ పెన్ పవర్:**సీనియర్ ఐపీఎస్ అధికారులు డీజీ అంజనీకుమార్, అభిలాష బిస్త్‌ను తెలంగాణ సర్కార్ రిలీవ్ చేసింది. ఈ మేరకు శనివారం (ఫిబ్రవరి 22) ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఇద్దరు ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. కాగా, రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి అలాట్ అయినప్పటికీ కొందరు ఐపీఎస్‌లు ఇప్పటికీ తెలంగాణ కేడర్‌లోనే కంటిన్యూ అవుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో పని చేస్తోన్న ఏపీ కేడర్ అధికారులు డీజీ అంజనీకుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతిని వెంటనే ఏపీకి వెళ్లేలా ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శుక్రవారం (ఫిబ్రవరి 21) ఆదేశించిన విషయం తెలిసిందే. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు డీజీ అంజనీకుమార్, అభిలాష బిస్త్‌ను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి రిలీవ్ పై తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అభిషేక్ మహంతి రిలీవ్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. దీంతో అభిషేక్ మహంతి రిలీవ్ విషయం ఈసీ చేతిలో ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. మిగిలిన ఇద్దరు ఏపీ ప్రభుత్వానికి రిపోర్టు చేయనున్నారు.

## ప్రభుత్వాన్ని మీరే కాపాడుకోవాలి

**బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ ఫిబ్రవరి 22 పెన్ పవర్:**బీసీలు తనకు రక్షణగా రావాలని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు. ముందుకు తీసుకెళ్లాల్సింది మీరేనని లేకుంటే బీసీ రిజర్వేషన్ రాదన్నారు. పకడ్బందీగా కుల గణన నిర్వహించాం...సర్వే పూర్తయ్యాక ఇంటి యజమాని సంతకం తీసుకున్నాం.. కుల గణనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజాభవన్‌లో బీసీ నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో దాదాపు 25 రోజులు పాటు రాహుల్‌గాంధీ తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చారని రేవంత్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాత ప్రజలు మనకు అధికారం ఇచ్చారని.. అధికారిక కార్యాచరణకు అధికార బృందాన్ని వేశామన్నారు. కులగణనలో మూడు రోజులు ఇండ్ల వివరాలు సేకరించామని.. ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించామన్నరా?. మొత్తం 8పేజీలో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించామని తెలిపారు. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకు పైగా కుటుంబాలు కులగణనలో పాల్గొన్నాయి.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదని రేవంత్ తెలిపారు. కులగణనను న్యాయపరంగా, చట్టపరంగా చేశామన్నారు. 96.9 శాతం జరిగింది 3.1 శాతం కులగణన సర్వే రాలేదని.. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంతమంది నాయకులు ఇంకా చేయించుకోలేదన్నారు. కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 కేటగిరీలుగానే జనాభా శాతాన్ని చెప్పారని.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో 5 కేటగిరీలు ఉన్నాయన్నారు. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదని గుర్తు చేశారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని మోదీ చెప్పారని.. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని బీజేపీ, బీఆర్ఎస్ భయపడుతోందన్నారు. చారిత్రాత్మకమైన, సాహసోపేతమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం తీసుకుంది.. భవిష్యత్‌లో కులగణన విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కులగణన తప్పు అయితే ఎక్కడ తప్పు ఉందో చూపించండి అని బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కులగణన సర్వే రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి. దానిని మీరు కాపాడుకోకపోతే మీకే నష్టం అని క్లాస్ తీసుకున్నారు. కట్టే పట్టుకొని కాపాడుకోండి. అంతా రేవంత్ రెడ్డే చూసుకుంటాడు. దేశంలో ఏ సీఎం చేయని సాహసం చేస్తున్నానని తెలిపారు. అంటే .. ఇప్పటికైతే ఇక రిజర్వేషన్లు ఉండవు కానీ.. తనకు మద్దతుగా ఉంటే.. రిజర్వేషన్లు తీసుకు వస్తానని రేవంత్ భరోసా ఇచ్చిటనట్లయింది.

## నిరుద్యోగ భృతి రావడంలేదు

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**నిజమాబాద్: పెన్ పవర్:**గ్రామాల అభివృద్ధిలో టీచర్ల పాత్ర కీలకం. కేసీఆర్ సీఎం అయ్యాక మండలి ప్రాధాన్యం తగ్గిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను కాంగ్రెస్ నెరవేర్చలేదు. ఉపాధ్యాయులు సమస్యలు పట్టించుకోలేదు. నిరుద్యోగ భృతి ఏమైంది. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పాలన నడుస్తోంది. రేవంత్ హామీ లపై చర్చకు సిద్ధమే. దమ్ముంటే ఇచ్చిన హామీలపై కార్యాచరణ ప్రకటించి సవాల్ విసురు. తెలంగాణ అమరుల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగిస్తున్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్. అధికారం బీజేపీ దే. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమం అబివృద్ధి కనిపిస్తోందని అన్నారు.

# మహాశివరాత్రికి 3 వేల స్పెషల్ బస్సులు.. ఏ టెంపుల్‌కు ఎన్ని బస్సులు.. ఫుల్ డీటేయిల్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ఆర్టీసీ మహాశివరాత్రి వేళ ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవ క్షేత్రాలకు 3 వేల ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ప్రకటించింది. శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444 స్పెషల్ సర్వీసులు నడుపుతున్నట్లు ప్రకటించింది. ఫిబ్రవరి 26న మహా శివరాత్రి కాబట్టి.. 24 నుంచి 28వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులను నడుస్తాయని వెల్లడించింది . గత శివరాత్రి కన్నా ఈ సారి 809 బస్సులను అదనంగా సంస్థ నడపనుంది.

### ఏక్కడి నుంచి ఎన్ని బస్సులు

భక్తుల సౌకర్యార్థం 43 శైవక్షేత్రాలకు 3 వేల ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో ప్రధానంగా శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలాలకు 171, కాళేశ్వరానికి 80, కొమురవెల్లికి 51 బస్సులతో పాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప వంటి ఆలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్‌లు, తాగునీరుతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది.

### టికెట్ రేట్లలో సవరణలు

రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 50 శాతం వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్‌ల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు.ఫిబ్రవరి 24 నుంచి 27 తేది వరకు (నాలుగు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 26 నుంచి 28 తేది వరకు(మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేస్తుంది.

### అన్ని బస్సుల్లో మహిళలకు ఫ్రీ

మహాశివరాత్రి స్పెషల్ బస్సుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం అమల్లో ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ కోరారు. స్పష్టం చేశారు. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం, వేములవాడకు వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని, టికెట్ల బుకింగ్ ను %ఙఙఙ.ఞఞత్రీఞఎబం.అఅ% వెబ్‌సైట్ లో చేసుకోవచ్చని అన్నారు. మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు

# ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత భారత్- 2047 ను సాకారం చేయటంలో కార్మికులది కీలకపాత్ర

**హైదరాబాద్ పెన్ పవర్:** అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో శనివారం జరిగిన భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రతినిధుల (బీఎంఎస్) అనుబంధ పారిశ్రామిక విభాగానికి చెందిన పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ నేషనల్ కాన్ఫెడరేషన్ 15వ త్రైవార్షిక ప్రారంభోత్సవ సమావేశాలలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కార్మికుల ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు ఈ - శ్రమ్ పోర్టల్ ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి చేపట్టిన అవగాహన కార్యక్రమాలతో ఇప్పటి వరకు 30 కోట్ల మంది కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని అన్నారు. 70 ఏళ్లుగా శ్రామిక, కార్మికుల పక్షాన నిలబడుతూ వారి కోసం పనిచేస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్ అని, బీఎంఎస్ వ్యవస్థాపకులు, ప్రచారక్ శ్రీ దత్తో పంత్ ను స్మరించుకున్నారు. భారత ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత భారత్ - 2047 కలను సాకారం చేసేలా అన్ని రంగాల్లో దేశాన్ని ఆత్మ నిర్బర్ భారత్ దిశగా శర వేగంగా అడుగులు వేసేందుకు కార్మికుల భాగస్వామ్యం అవసరమని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం నారీ శక్తిని బలోపేతం చేసేలా, ప్రసూతి చట్టాన్ని సవరించి, సెలవులను 12 వారాల నుంచి 20 వారాలకు పెంచినట్టు తెలిపారు. అలాగే కనీస వేతనాన్ని 10 వేల నుంచి 21 వేలకు పెంచి కార్మికులకు అండగా నిలిచామని, ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను 12 వేల నుంచి 18 వేలకు పెంచామని అన్నారు. ఉద్యోగుల పెన్షన్ పథకాన్ని సవరించి కనీస పెన్షన్ నెలకు వెయ్యి రూపాయలకు, గ్రాట్యుటీ మొత్తాన్ని 2018 నుంచి 10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచినట్టు శ్రీనివాస వర్మ తెలిపారు. ఈఎస్ఐ చందాదారులకు మరణ బీమా కవరేజ్ గరిష్ట పరిమితిని 3.6 లక్షల నుంచి 6 లక్షలకి పెంచి వారికి ప్రయోజనం చేకూర్చామని, అసంఘటిత రంగ కార్మికులకు ఈఎస్ఐ ప్రయోజనాలను విస్తరింపజేశామని అన్నారు. మొన్నటి బడ్జెట్లో స్విగ్గి, జొమోటోలో పని చేసే కార్మికులు కూడా ఈ - శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించిన ఘనత తమకే దక్కిందని అన్నారు. మోదీ నిర్ణయంతో కోటి మందికి ప్రయోజనం చేకూరుతోందని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల సంక్షేమానికి మరిన్ని సంస్కరణలు తీసుకొస్తామని, మజ్దూర్ సంఘ్ ప్రతినిధులు ఈ సమావేశం ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చే తీర్మానాలను అధికారులతో స్టడీ చేసి సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు కృషి చేస్తానని, కార్మికులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా నెరవేర్చాలని కేంద్ర మంత్రి వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలిండియా బీఎంఎస్ ప్రెసిడెంట్ హరన్మయ్ పాండ్యా జీ, ఆల్ ఇండియా బీఎంఎస్ ప్రభారి పిఎస్ఈఎన్ఎస్ ఎస్.మల్లేశం జీ, ఆల్ ఇండియా బీఎంఎస్ కార్యదర్శి రామ్‌నాథ్ గణేశా జీ, పెద్ద సంఖ్యలో మజ్దూర్ సంఘ్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# లిఫ్ట్ లో ఇరుక్కున్న చిన్నారి మృతి



**హైదరాబాద్, ఫిబ్రవరి 22: పెన్ పవర్:**న్న రెండున్నర గంటల రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి ఆ బాలుడిని లిఫ్ట్ లో నుండి బయటకు తీశారు. కానీ మృతువు మాత్రం బాలుడిని వెంటాడి దరికి చేరింది. అభం శుభం తెలియని ఆ బాలుడు.. చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచాడు. ఈ ఘటన హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ శాంతినగర్ లో జరిగింది.హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ శాంతినగర్ లో ఆరేళ్ల బాలుడు లిఫ్ట్ లో ఇరుక్కున్న విషయం తెలిసిందే. ఆ బాలుడిని అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండున్నర గంటలకు పైగా శ్రమించి, వైద్యశాలకు తరలించారు. అనంతరం వైద్యుల సలహా మేరకు కుటుంబ సభ్యులు నీలోఫర్ వైద్యశాలకు బాలుడిని తరలించి చికిత్స అందించారు.చికిత్స పొందుతున్న బాలుడు శనివారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆక్సిజన్ అందక బాలుడి అవయవాలు దెబ్బతినడంతో ఆరోగ్యం మరింతగా క్షీణించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడు మృతి పై స్థానిక కార్పొరేటర్ ఖాసిం మాట్లాడుతూ.. బాలుడు లిఫ్ట్ లో చిక్కుకున్నట్లు సమాచారం అందుకున్న వెంటనే జీహెచ్ఎంసీ అధికారులను స్పాట్ కు పిలిపించామన్నారు. ఆ తర్వాత బాబును అతి కష్టం మీద బయటకు తీయడం జరిగిందన్నారు. అనంతరం వైద్యశాలకు తరలించగా, బాబును కాపాడే ప్రయత్నం చేశారని అయినప్పటికీ మృతి చెందడం, దురదృష్టకరమైన ఘటనగా కార్పొరేటర్ విచారం వ్యక్తం చేశారు. కాగా బాలుడు తన తాతతో కలిసి లిఫ్ట్ లో పైకి వస్తున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బాలుడి మృతి పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మీ ఇంట్లో పిల్లలు ఉన్నారా.. అలాగే లిఫ్ట్ సౌకర్యం కూడా ఉందా? అయితే తస్మాత్ జాగ్రత్త అంటున్నారు అధికారులు. లిఫ్ట్ సౌకర్యం ఉన్న గృహాలలో చిన్నారుల కదలికలపై పెద్దల దృష్టి ఉండాల్సిన అవసరం ఉంది. చిన్నారులను లిఫ్ట్ లో తీసుకు వెళుతున్న క్రమంలో వారికి లిఫ్ట్ వైపుకు రాకూడదని సూచించాలి. అదే మాటలు అర్థం చేసుకొనే పిల్లలతో లిఫ్ట్ ఉపయోగించే విధానాన్ని వివరించాలి. ఇష్టారీతిన లిఫ్ట్ లో గల బటన్స్ ప్రెస్ చేయరాదని హెచ్చరించాలి. అంతేకాకుండా చిన్నారులు లిఫ్ట్ వైపు వెళ్లిన సమయంలో జరిగే అనర్థాల గురించి వారి మాటల్లోనే వివరించాలి .కొన్ని సార్లు లిఫ్ట్ లో ఉండి బయటకు వచ్చే తీరు తెలియక కూడా చిన్నారులు ఇబ్బంది పడతారు. అందుకు అర్థం చేసుకొనే వయస్సుకు చిన్నారులు వచ్చేంత వరకు వారిని లిఫ్ట్ వైపు పంపించరాదు. మనతో పాటు లిఫ్ట్ లో చిన్నారులు ఉన్నప్పుడు తప్పనిసరిగా ఒక చేతితో వారిని పట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనియెడల లిఫ్ట్ లో ఏదైనా లోపం తలెత్తితే చిన్నారికి తీవ్ర గాయాలయ్యే అవకాశాలు ఉంటాయి.చాలా వరకు లిఫ్ట్ సౌకర్యం ఉన్న గృహాలలో పదే పదే చిన్నారుల ఆనందం కోసం లిఫ్ట్ లో రాకపోకలు సాగిస్తుంటాం. అలాంటి అలవాటుతో పెద్దల పర్యవేక్షణ లేని సమయంలో చిన్నారులు లిఫ్ట్ లోకి వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. ఆటో మేటిక్ లిఫ్ట్ సౌకర్యం ఉన్న సమయంలో చిన్నారులు లిఫ్ట్ లో చిక్కుకున్నా అవి ఎక్కడో ఒక చోట ఆగిపోయే పరిస్థితి ఉంటుంది. కానీ ఆటోమేటిక్ లిఫ్ట్ లేని పరిస్థితుల్లో చిన్నారులపై ఓ కన్ను ఉంచాల్సిందే. శాంతినగర్ లో జరిగిన ఘటనలో ఆరేళ్ల బాలుడు మృతి చెందడం విషాదకరం. మున్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలని అందరం కోరుకుందాం.

# సజ్జనార్ సార్... సారీ... ఇంకెప్పుడు చేయను

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 పెన్ పవర్:**నాని సారీ చెప్పాడు. ఇకపై అలాంటి పనులు చేయనంటూ ప్రామిస్ కూడా చేశాడు. అంతేకాదు తన ఫాలోవర్స్ తో పాటు, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు సైతం తనను క్షమించాలని వేడుకున్నాడు. అసలేం జరిగిందంటే..సీనియర్ ఐపీఎస్ అధికారి, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తన ట్విట్టర్ ఖాతా ద్వారా బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారి భరతం పడుతున్న విషయం తెలిసిందే. తక్కువ కాలంలో డబ్బులు సంపాదించవచ్చని పలువురు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో, అమాయకులైన ప్రజలను అప్రమత్తం చేసేందుకు సజ్జనార్ పలు వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. ఎందరో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల దారుణాలకు బలైన ఘటనలు సైతం ఉన్నాయి. అటువంటి వారిని అప్రమత్తం చేసేందుకు సజ్జనార్ బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారిని పలుమార్లు హెచ్చరించారు.ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న ఇన్ఫ్లూయెన్సర్ల వీడియోలను పోస్ట్ చేస్తూ ఇటువంటి ప్రకటనల పట్ల తస్మాత్ జాగ్రత్త అంటూ సజ్జనార్ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. తాజాగా వైజాగ్ కు చెందిన మత్స్యకారుడు నాని విడుదల చేసిన ఓ బెట్టింగ్ ప్రమోషన్ కు చెందిన వీడియోను ఆయన ఎక్స్ ఖాతా ద్వారా ట్వీట్ చేశారు. ఇలాంటి మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనితో వైజాగ్ నానికి పలువురు బ్యాడ్ కామెంట్స్ చేయడంతో పాటు, ఇటువంటి వాటిని ప్రచారం చేసి యువతను దెబ్బతీయొద్దంటూ కోరారు.సజ్జనార్ లాంటి పోలీసు అధికారి వీడియో పోస్ట్ చేయడంతో నానిపై నెటిజన్ల నుండి విమర్శల వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో నాని ఓ వీడియోని విడుదల చేశాడు. బెట్టింగ్ యాప్ లను ప్రమోషన్ చేసి తాను తప్పు చేశానని నాని ఒప్పుకున్నాడు. తాను చదువుకోలేదని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా ప్రమోట్ చేసే విధానం చూసి మోస పోయానన్నాడు. ఇలాంటి ప్రమోషన్స్ చేయడాన్ని తాను తప్పుగా భావిస్తున్నట్లు వీడియో విడుదల చేశాడు. ఇకనుండి బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేయనని చెప్పుకొచ్చాడు.తనను ఫాలో అవుతున్న ఫాలోవర్స్ ను మోసం చేయడం తప్పుగా భావించానని, సరైన సమయంలో పోలీస్ అధికారి సజ్జనార్, తనను అప్రమత్తం చేశారని నాని అన్నాడు. ఎంతో మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్లను ఇక నుండి తాను ప్రమోట్ చేయనని ప్రకటించాడు. అంతేకాకుండా సోషల్ మీడియా ఫాలోవర్స్ కు సారీ చెబుతూ నాని ఆవేదనకు గురయ్యాడు.

నాని విడుదల చేసిన వీడియోను సజ్జనార్ పోస్ట్ చేసి బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ చేయనంటూ ప్రకటించడంపై అభినందిస్తూ.. మిగిలిన సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు మారకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు. ఎందరో అమాయకులు బెట్టింగ్ యాప్ లకు బలవుతున్న పరిస్థితులలో, సజ్జనార్ స్పందిస్తూ.. యువతను చైతన్య పరచడంపై నెటిజన్స్ అభినందనలు తెలుపుతున్నారు.

# హైదరాబాద్ లో రోజు రోజుకీ కొత్త మోసాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 పెన్ పవర్:**హైదరాబాద్ లో రోజు రోజుకీ కొత్త మోసాలు బయటపడుతున్నాయి. ఎవరూ అమాయకంగా కనిపిస్తారో వారిని ఇట్టే మోసం చేస్తారు. భాగ్యనగరంలో రకరకాల మోసాలు చూస్తుంటాం. ఆన్ లైన్ లో మోసాలు, ఫ్లిప్ కార్ట్, అమెజాన్ పేరు వాడుకుని చాలా రకాలుగా ప్రజలను మోసం చేస్తుంటారు. తాజాగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న వారిని మై ఫ్రూట్ బాక్స్ పేరుతో మోసం చేసిన ఘటన హైదరాబాద్, బోరబండలో చోటుచేసుకుందిమార్నింగ్ బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ కు వివిధ పండ్లను సప్లై చేస్తామని ఆన్ లైన్ లో ప్రమోషన్ కూడా చేయించారు. ఫ్రూట్ బౌల్ కు రూ.3000, మినీ ఫ్రూట్ బౌల్ కు రూ.1500 వరకు ఛార్జ్ చేస్తున్నారు. డబ్బులుచెల్లించిన తర్వాత ఫ్రూట్ డెలివరీ చేయకుండా ముఖం చాటేస్తున్నారు. ఇప్పటికే ఇలా చాలా మంది మోసపోయారు.కాల్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదన్న కస్టమర్స్ లబోదిబోమంటున్నారు. ఆఫీస్ కు వెళ్లి అడిగితే కేసు పెడుతున్నారని కస్టమర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మై ఫ్రూట్ బాక్స్ వల్ల 1600 మందికి పైనే మోసపోయారని తెలుస్తోంది. మై ఫ్రూట్ బాక్స్ నడిపే వారిని కఠినంగా శిక్షించాలని కస్టమర్స్ అధికారులను వేడుకుంటున్నారు.బోరబండ, శ్రీనగర్ కాలనీలో ఓ కస్టమర్ మోసపోయాడు. ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్ లల్లో చూసి తాము ఆర్డర్ పెట్టామని వాపోయాడు. ఆర్డర్ పెట్టి వారం రోజులు అవుతుందని.. డబ్బులు చెల్లించే వరకు స్పందించారని.. చెల్లించాక వాళ్లు అందుబాటులో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ స్టాగ్రామ్ చూసి రూ.3000 డబ్బులు పే చేశానని మరో బాధితుడు వాపోయాడు. ఆ తర్వాత డబ్బులే చెల్లించలేదని.. కనీసం అందుబాటులో లేరని బాధిత వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు. వారికి వందల సార్లు ఫోన్ చేశామని అయినప్పటికీ స్పందించలేదని వాపోయారు.

## పాలించే రాష్ట్రాన్ని అవమానించుకుంటారా

**హైదరాబాద్, ఫిబ్రవరి 22: పెన్ పవర్:**కాళేశ్వరం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ పెరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.గత 15 నెలలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ నాయకులు మాట్లాడిందే మాట్లాడుతున్నారు. రాష్ట్రం దివాళ తీసిందని మాట్లాడే ఇలాంటి సీఎం ఎక్కడా లేరు. ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలంగాణ స్టేట్ స్టాటిస్టకల్ అబ్స్ట్రాక్ట్ రిలీజ్ చేశారు. ఇందులో కొన్ని వాస్తవాలు చెప్పారు. ఇన్ని రోజులు సీఎం మాట్లాడిన అబద్దాలను తిప్పకొడుతూ ఈ అట్లాస్ లో వాస్తవాలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ సహచరుడు భట్టి విక్రమార్క విడుదల చేసిన అట్లాస్ చదువుకోండి' అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.'డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విడుదల చేసిన అబ్ స్ట్రాక్ట్ లో 2014లో తలసరి ఆదాయంలో తెలంగాణ పదో స్థానంలో ఉండగా.. 2022-23 నాటికి నెంబర్ వన్ స్థానంలో ఉందని పేర్కొంది. 2014లో రాష్ట్ర తలసరి ఆదాయం 1,24,00 ఉండగా.. ఇప్పుడు రాష్ట్ర తలసరి ఆదాయం 3,56,00 ఉంది. దేశ జీడీపీలో 5.1 శాతం తెలంగాణ నుంచే వస్తోంది. 2014లో రాష్ట్ర జీఎస్డీపీ రూ.5లక్షల కోట్లు ఉండగా.. ప్రస్తుతం రూ.15లక్షల కోట్లకు పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్, రైతుబంధు స్కీం వల్ల రైతులకు మేలు జరిగింది' అని రిపోర్టుల్లో ఉందని కేటీఆర్ పేర్కొన్నారుకురుమ సోదరులు, యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ స్కీం ప్రారంభించి దేశంలోనే గొర్రెల సంఖ్యలో ప్రథమ స్థానం సాధించాం. 2014 నుంచి 2023 వరకు విద్యుత్ సామర్థ్యం పెరిగింది. పదేళ్ల కింద ధాన్యం ఉత్పత్తి 68లక్షల టన్నులు ఉంటే ప్రస్తుతం 2.68లక్షల ఉత్పత్తికి పెరిగింది. పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తితో రెట్టింపు వృద్ధితో తెలంగాణ అభివృద్ధి చెందిందని మీరు విడుదల చేసిన రిపోర్టుల్లో ఉంది' అని కేటీఆర్ తెలిపారు. ఇప్పటికైనా, సీఎం రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి. పదే పదే కేసీఆర్ ను తిట్టడం మానేయాలి. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం 22వేల కోట్లు మిత్తి మాత్రమే కట్టిందని చెప్పారు.

# కూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్

**నల్గొండ, ఫిబ్రవరి 22 పెన్ పవర్:** ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ వద్ద 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలడంతో అందులో పనిచేస్తున్న వారు పలువురికి గాయాలయ్యాయి. ఎస్ఎల్బీసీ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్, నాగర్కర్నూల్ ఎస్పీ, అగ్నిమాపక శాఖ, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, కొందరు అధికారులు ప్రత్యేక హెలికాప్టర్ లో ప్రమాదం జరిగిన ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాంతానికి బయలుదేరారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. ఎస్ఎల్బీసీ టన్నెల్ శ్రీశైలం ఎడమవైపు సొరంగం వద్ద 14వ కిలోమీటర్ నుంచి 3 మీటర్ల మేర పైకప్పు కూలిపోయింది. కొందరు టన్నెల్ లో చిక్కుకుపోయారని సమాచారం. వారిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. నేటి ఉదయం 8.30 గంటలకు ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత ఫిబ్రవరి 18న టన్నెల్ తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి.త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పనులు తిరిగి ప్రారంభించింది. ఎస్ఎల్బీసీ ఎడమవైపు సొరంగం వద్ద 4 రోజుల కిందట మళ్లీ పనులు మొదలయ్యాయి. శనివారం ఉదయం పనులు కొనసాగుతుండగా దోమలపెంట సమీపంలో టన్నెల్ కూలిపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అధికారులు ప్రమాదం జరిగిన టన్నెల్ వద్దకు వెళ్లి పరిశీలిస్తున్నారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాజెక్టు కథేంటీ..

నల్లగొండ జిల్లాకు సాగునీరు, తాగు నీరు అందించేందుకు ఎస్ఎల్బీసీ సొరంగం ప్రాజెక్టుకు




రూపకల్పన చేశారు. దివంగత సీఎం వైఎస్సార్ హయాంలో 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులు చేపట్టారు. ఐదేళ్ల కాలంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావించింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నల్లగొండకు కృష్ణా జలాలు 30 టీఎంసీలు తరలించాలని ఈ సొరంగం పనులకు శ్రీకాం చుట్టారు. గతంలో టన్నెల్ బోరింగ్ మిషన్తో ాఒఃఅ సొరంగం తవ్వకాలు చేపట్టగా ఏదో కారణంతో పనులు ఆగుతున్నాయి. కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు, కొన్నిసార్లు వరదలతో పనులు వాయిదా పడుతూ వచ్చాయి.ఇన్ లెట్, అవుట్ లెట్ సొరంగాలు కలిపి మొత్తం 44 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా.. 34 కిలోమీటర్ల పనులు పూర్తయయాయి. మిగిలిన 9.5 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేయాలని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026 జూన్ వరకు పనులు పూర్తిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రాజెక్టు అంచనా ఖర్చు రూ.4,637కు పెంచగా.. ఇందులో రూ.2646 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ పనులు పూర్తయితే 200 పైగా గ్రామాలకు తాగునీరుతో పాటు 3.41 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది.

నిధుల లేమే ప్రధాన సమస్య

ాఒఃఅ సొరంగంలో 14వ కిలోమీటర్ దగ్గర ప్రమాదం జరిగింది. పైకప్పు 3 మీటర్ల మేర కుంగిపోయిన ఘటనలో? కొందరు కార్మికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఇరిగేషన్ అధికారులు? ప్రమాదానికి గల కారణాలు విశ్లేషిస్తున్నారు. ప్రమాదంపై మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి కూడా ఆరా తీశారు. కొన్నేళ్లుగా ఆగిపోయిన ాఒఃఅ సొరంగం పనులు? తిరిగి 4 రోజుల కిందటే ప్రారంభమయ్యాయి. ఈలోపే పైకప్పు కూలిపోవడంతో? దానికి కారణాలేంటో అధికారులు తెలుసుకుంటున్నారు. అయితే ఈ ప్రమాద సమయంలో 50 మంది వరకు టన్నెల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో ఏడుగురు ఆచూకీ తెలియాల్సి ఉందని సిబ్బంది చెబుతున్నారు శ్రీశైలం నుంచి సొరంగం మార్గం ద్వారా నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలనే లక్ష్యంతో 2005లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో శ్రీశైలం సొరంగం మార్గం పనులు మొదలయ్యాయి. 16 ఏళ్లు పైనే అవుతున్నా ఇంకా ఈ పనులు పూర్తి కాలేదు. మరో 10 కిలోమీటర్లు ాఒఃఅ సొరంగం పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే 30 టీయంసీల నీటిని తరలించి నల్గొండ జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 516 ఫ్లోరైట్ పీడిత గ్రామాలకు కృష్ణా జలాలను అందించేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు.ాఒఃఅ ప్రాజెక్టులో భాగంగా 44 కిలోమీటర్ల మేర ఇన్లెట్, ఔట్లెట్ సొరంగాలను తవ్వే పనులు కొన్నేళ్లుగా సాగుతున్నాయి. ఇప్పటికే 34 కిలోమీటర్లకు పైగా సొరంగం పనులు పూర్తికాగా.. ఇంకా 9.5 కిలోమీటర్లకు పైగా తవ్వాల్సి ఉంది. ఈ పనుల కోసం 4 వేల 600 కోట్లకుపైగా నిధులు విడుదల చేయాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం.. ఇటీవలే గ్రీన్ఛానెల్ కింద తొలివిడతగా 2 వేల 200 కోట్లు విడుదల చేసింది. టన్నెల్ బోరింగ్ మిషన్తో 4 రోజుల కిందటే పనులు తిరిగి ప్రారంభించారు. ఈలోపే ఈ ప్రమాదం జరిగింది.2005లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. ాఒఃఅ ప్రాజెక్టు నిర్మాణానికి 2 వేల 200 కోట్లతో పరిపాలనా అనుమతులు జారీ చేసింది. 60 నెలల్లో పనులు పూర్తి చేసి నల్లగొండ జిల్లాకు 30 ఽఓఅల నీటిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ జలాల ద్వారా 3 లక్షల 41 వేల ఎకరాలకు సాగునీరు, 200 గ్రామాలకు తాగునీరు ఇవ్వాలని భావించింది. కానీ? టన్నెల్ తవ్వకం పనులు మొదలయ్యాక అనేక సాంకేతిక సమస్యలు, వరదల కారణంగా పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ఓవైపు టన్నెల్ బోరింగ్ మిషన్ పాడైపోవడం, ఃఖీూ ప్రభుత్వం వచ్చాక ాఒఃఅకి నిధులు విడుదల చేయపోవడంతో? పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక? ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ాఒఃఅ పనులను ప్రారంభించింది.

# చంద్రబాబు చేతిలో రేవంత్ కీలు బొమ్మ

**నిజామాబాద్, ఫిబ్రవరి 22 పెన్ పవర్:** బనకచర్ల ప్రాజెక్టు వెనుక కుట్ర దాగి ఉందని, ప్రజా భవన్ లో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం తర్వాత చంద్రబాబు ప్రకటన చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. నిజామాబాద్ పసుపు మార్కెట్ యార్డును ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా పసుపు రైతుల సమస్యలు, పసుపు ధరలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు రాష్ట్రాల సీఎంలు ప్రజా భవన్ లో సమావేశం అనంతరం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు చేపడుతామని ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బ్రీఫ్ చేసిన తర్వాతనే ఈ ప్రకటన వచ్చింది.గోదావరి నుంచి 200 టీఎంసీలు తరలించడానికి ఏపీ బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోంది. తెలంగాణ దగ్గరి నుంచి నీటిని ఏపీ ఎత్తుకపోతుంటే చేతకాని సీఎం రేవంత్ రెడ్డి చూస్తూ నిలబడ్డారు. ఎందుకంటే నోట్ల బ్యాగుతో దొరికిన రేవంత్ రెడ్డి జుట్టు ఏపీ సీఎం చంద్రబాబు చేతిలో ఉంది. చంద్రబాబుకు కేంద్రం మద్దతు ఉంది. అందుకే కేంద్రం, ఏపీ ఎలా చెబితే రేవంత్ రెడ్డి అలా ఆడతారు.

తెలంగాణ మంచి కోరినట్లయితే చంద్రబాబు ప్రాజెక్టు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖ ఎందుకు రాయడం లేదు. రాష్ట్రానికి నష్టం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టుల్లో కేసులు వేయకపోవడంతో అనుమానాలు నిజమయ్యాయి. ఆనాడు ఏపీ ప్రాజెక్టులు చేపడితే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖలు రాశారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతుల కంటే చంద్రబాబుపై ఎక్కువ ప్రేమ ఉందా ? ఈ విధంగా గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా ?. రాష్ట్ర రైతుల ఉసురు తీసి గోదావరి, కృష్ణా జలాలు ఏపీకి ఇచ్చి గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా ?. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి రాయాలి. అవసరమైతే కోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయాలి. కేంద్రం నామమాత్రంగా పసుపు బోర్డు ఏర్పాటు ఏర్పాటు అంటూ గెజిట్ జారీ చేసింది. ఆ పసుపు బోర్డుకు చట్టబద్ధత లేదు. కనుక పసుపు

ధరలు పడిపోయే అవకాశం ఉంది. ఒకవేళ పసుపు బోర్డుకు చట్టబద్ధత ఉంటే బయటి దేశాల నుంచి నాసిరకం పసుపు దిగుమతులు తగ్గుతాయి. స్థానిక రైతుల పసుపునకు మంచి రేటు లభిస్తుంది. నాలుగైదు రోజులు ఎదుచూసినా పసుపు కొనడం లేదు. సిండికేట్ గా మారి పసుపు ధర తగ్గిస్తున్నారు. ఎంత నాణ్యత ఉన్నా పసుపునకు ధర లభించడం లేదు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ పసుపునకు 12 వేల కనీస ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. దాని కంటే తక్కువ ధర ఉంటే బోనస్ రూపంలో మిగతా డబ్బును ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. పసుపుకు తక్షణమే బోనస్ ప్రకటించాలని మా డిమాండ్. పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించడంతో పాటు, కనీస మద్ధతు ధర ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. మార్చి 1వ తేదీలోపు పసుపు పంటకు బోనస్ ప్రకటించకపోతే జిల్లా కలెక్టరేట్ ను దిగ్భందిస్తాం' అని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ ఖర్మ

తనపై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత కౌంటర్ ఇచ్చారు. 'ఆఖరికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా రేవంత్ తీరు మారలేదని, తనపై కామెంట్స్ చేయవద్దని కోర్టు చీవాట్లు పెట్టినా తనపై మాట్లాడుతూనే ఉన్నారని కవిత ప్రస్తావించారు. సుప్రీం కోర్టు తిట్టిన మొట్టమొదట సీఎం రేవంత్ రెడ్డి కావడం తెలంగాణకు పట్టిన ఖర్మ. నేను రేవంత్ రెడ్డిలా మాట్లాడి నా స్థాయిని తగ్గించుకోలేను. నోరుంది కదా అని, ఆయనలా మాట్లాడలేనని' కవిత వ్యాఖ్యానించారు.